**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.18-05-2018.**

## <u>గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా మిత్ర ఆధ్వర్యంలో బుర్ర కథలు</u>

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు నివారించుటకు విజయవాడ పోలీస్ శాఖ, విజయవాడలోని వివిధ పోలీస్ స్టేసన్ పరిధిలోని మహిళా మిత్ర ఆద్వర్యంలో బుర్రకథలద్వారా మహిళలకు సంభందించిన చట్టాలు మరియు ప్రభుత్వం వారికి రక్షణకి చేసిన ఎన్నో కార్యక్రమాలను మహిళా మిత్ర వారికి ఏవిధంగా సహాయపడుతుంది అని బుర్రకథల ద్వారా చెప్పడం జరిగింది.

ది. 18. 5. 2018వ తేది విజయవాడ, గన్నవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గన్నవరం బాయిస్ స్కూల్‌లోని విధ్యార్ధులకు మహిళామిత్ర ఆద్వర్యంలో మహిళలపై జరుగుతున్న దాడులను రూపమాపేందుకు ప్రజలలోకి వెళ్ళి వివిధ రకాల బుర్రకథల రూపంలో విధ్యార్ధులకు తెలియజేయడమైనది. దీని వలన విధ్యార్థి వయస్సునుండే మహిళలతో ఎలా మెనగాలి, వారిని ఏవిదంగా గౌరవించాలి, వారికి గల సమస్యలను మరియు ప్రేమా ఆప్యాయతలు గురించి బుర్రకథల రూపంలో విధ్యార్ధులకు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రంలో గన్నవరం ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీధర్ గారు, మహిళామిత్ర సభ్యులు, స్కూలు ప్రిన్స్‌ఫల్ గారు మరియు స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

--xx--